TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# "తెలంగాణ ప్రజల ఆకాంక్షలు-రాజకీయ పార్టీల వైఖరి"

హైదరాబాద్, ఏప్రిల్ 12:

ఎన్నికలను పురస్కరించుకొని ఆయా పార్టీలు విడుదల చేసిన మేనిఫెస్టోలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేవిగా, వాటిని నెరవేర్చేవిగా లేవని వక్తలు అన్నారు.

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం'లో "తెలంగాణ ప్రజల ఆకాంక్షలు-రాజకీయ పార్టీల వైఖరి" అనే అంశంపై  చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జి. లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, తెలంగాణ ప్రజాసమితి ఉపాధ్యక్షురాలు మీరా కిశోర్, తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి పిట్టల రవీందర్, ఇఫ్లూ రీసెర్చ్ స్కాలర్ నయనాల సతీష్ ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీల మేనిఫెస్టోలన్నీ ఒకే రకంగా ఉన్నాయని, నీళ్ళు, విద్యుత్, వనరుల వినియోగం లాంటి అంశాలను సరిగా పట్టించుకోలేదని, ఆచరణసాధ్యంకాని హామీలు ఇచ్చారని విమర్శించారు. తెలంగాణ రైతాంగంలో 75 శాతం మంది అర ఎకరం నుంచి ఐదెకరాల లోపు ఉన్న వారేనని, బోరు బావులు అత్యధికం ఇక్కడే ఉన్నాయని వీటి గురించి మాత్రం ఎవరూ పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఎన్నో భూవివాదాలు నెలకొన్నాయని, జమాబందీ 70 ఏళ్ళుగా జరగలేదని పేర్కొన్నారు.

విద్యార్థి నాయకుడు సతీష్ మాట్లాడుతూ మేనిఫెస్టోలను చూస్తుంటే, వీటన్నింటినీ రాసింది ఒక్కరేనా అనే సందేహం కలుగుతోందని అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి ఎన్నికల్లో మేనిఫెస్టోలకు ప్రాధాన్యం పెరిగిందని,  పార్టీలు మాత్రం కీలక అంశాలను పెట్టాయని విమర్శించారు. తెలంగాణ బిల్లులో ఉన్న లొసుగులను ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. ప్రజలు కోరుకున్న తెలంగాణ రాలేదని, లగడపాటి లాంటి సీమాంధ్ర నాయకులు కోరుకున్న తెలంగాణ వచ్చిందని విమర్శించారు. ఉమ్మడి రాజధాని, స్థానికత, విద్య కార్పొరేటీకరణ, పదేళ్ళ పాటు విద్యా,ఉద్యోగావకాశాలు, స్థానిక వనరులు, పోలవరం ప్రాజెక్టు, ఆదివాసీలు లాంటి అంశాలను అన్ని పార్టీలూ విస్మరించాయని అన్నారు.

కార్యక్రమంలో టీఆర్‌సీ చైర్మన్ ఎం.వేదకుమార్, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకుడు శివాజీ, సనా ఉల్లా, నరహరి, అన్వర్ పటేల్, శ్రీధర్ దేశ్‌పాండే, నరేందర్ పద్మశాలి, పిట్టల శ్రీశైలం, కొమ్మిడి నరసింహారెడ్డి, దామోదర్ రెడ్డి, ఎ.యు. రామారావు, చందారాములు, బి.రవి, సుధాకర్ గౌడ్, ఎన్.కృష్ణకుమార్, ఆర్. అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సోమేష్

కో ఆర్డినేటర్, టీఆర్‌సీ

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org